క్రాప్ లోన్ మాఫీ కోసం..
దరఖాస్తుల చేసుకోండి



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రంలో క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతు తమ ఆధార్ కార్డు జిరాక్స్, 2 పాస్ ఫోటోల తోపాటు ఫోన్ నంబర్ కార్యాలయంలో అందజేయాలని సహకార సంఘం చైర్మన్ ఉడతల భాస్కర్ రావు , సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ గురువారం ఒక పాటలో తెలిపారు. రైతులు వెంటనే తమ జిరాక్స్ పత్రాలు అందజేయాలని వారు పేర్కొన్నారు . ఆయన పత్రాలు అందించిన రైతులకు మాత్రమే పంట రుణమాఫీ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | మే 17, 2024 | www.navatelangana.com

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కందనూలు

2024 25 విద్య సంవత్సరంనకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీమ్ ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పీ.కమలాకర్ రెడ్డి కోరారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీమ్ కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన ఎస్టీ అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరం నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీమ్ క్రింద స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, మాస్టర్ పీహెచ్డీ, రీసర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్ అందిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపల ఈ పోర్టల్ లో overseas. tribal.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మాగబెడుతున్న..
మామిడి పండ్ల కేంద్రాలపై దాడులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు ఆదేశాల మేరకు గురువారం మహబూబ్ నగర్ జిల్లాలో సంస్థ సభ్యులతో కలిసి జిల్లాలో కృత్రిమ పద్ధతిలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ గైడ్లైన్స్ని పట్టించుకోకుండా నిషేధిత పద్ధతిలో పండ్లను మగ్గపడుతున్నటువంటి స్థావరాలపై తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా సంస్థ సభ్యులతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న పండ్ల వ్యాపార స్థావరాలపై ఇన్స్పెక్షన్ చేపట్టడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆదేశాలకు అతీతంగా పండ్లను మగ్గపడుతున్నటువంటి పరిస్థితి గమనించామని తెలిపారు. నిబంధనల ప్రకారం.. హాఫ్ ఆగ్రహం ఎత్తలిన్ గ్యాస్ ని చిల్లులు గల బాక్స్లో పెట్టి 10 కిలోల మామిడి పండ్లను మగ్గపెట్టేందుకు పది కిలోల క్రేట్లో మామిడికాయల మధ్యలో పండ్లకు తగలకుండా నిల్వ ఉంచి 24 గంటల అనంతరం ఆ కెమికల్ ప్యాకెట్ ఉన్నటువంటి బాక్సని మామిడికాయల మధ్యలో నుంచి తొలగిస్తున్నట్లు వారు వెల్లడించారు.. అలా కాకుండా పది కిలోల మ్యాంగోస్ కి ఆరు నుంచి ఏడు ఎతిలిన్ కెమికల్ ప్యాకెట్లను నేరుగా మామిడిపండ్ల పైన వెయ్యడం వాడడం చేస్తున్నారన్నారు., ఎక్కువ మోతాదులో కెమికల్ ప్యాకెట్లు వాడటం వల్ల అవి తినడంతో ప్రజల ఆరోగ్యాలు రకరకాలుగా పాడవుతాయని ముఖ్యంగా చిన్నపిల్లలు ఇష్టపడుతుంటారు కాబట్టి వాళ్లకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మా దృష్టికి వచ్చినటువంటి విషయమై ప్రజలకు తెలియజేసేందుకు జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం మొదలుపెట్టాం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరారు. ఈ సంవత్సరం ఉన్నటువంటి మామిడిపాయలన్నీ కృత్రిమ పద్ధతిలో పండించినవి, కాబట్టి ఈ శాటిలైట్లు మొదలు పెట్టాం తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సంవత్సరం ఉన్నటువంటి మామిడిపాయలన్నీ కృత్రిమ పద్ధతిలో పండించినవి అని, ఈ సంవత్సరం మామిడి పండ్లు కొనే విషయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలించి క్షుణ్ణంగా గమనించి కొనాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే ఇలాంటి కెమికల్ సబ్జెక్టుల ద్వారా మాకు పెట్టి పండ్లు స్థావరాల ఎక్కడున్నా సంస్థ దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గున్నడు బాలరాజు వైస్ ప్రెసిడెంట్ బాలచందర్, రామేశ్వర్ రెడ్డి, జూపార్ అలీక సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ నాగరాజు, జెంట్స్ సెక్రెటరీ చందు , తిమ్మాపురం నరసింహ, నరేందర్ ఎగ్జిట్ మెంబర్ ఉషన్ తదితరులు ఉన్నారు.

ఖరారు కాని.. వ్యవసాయ ప్రణాళిక

- ఖరీఫ్‌కు మరో పక్షం రోజులే
- యంత్రీకరణ, సబ్సిడీ విత్తనాలు అందుబాటులో లేవు
- అరకొరగా ఎరువులు
- రైతుబంధు సమయానికి వచ్చేది అనుమానమే
- రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఆధునిక వ్యవసాయం ద్వారానే అధిక దిగుబడులు వస్తాయని అధికారుల సూచనలు బాగానే ఉన్నాయి.. కాని యంత్రీకరణ పరికరాలు లేకుండా వ్యవసాయం ముందుకు సాగదు. పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు రైతుబంధు వంటి పథకాలు అమలు చేయకపోవడంతో ఖరీఫ్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. రేపు జరిగే మంత్రివర్గ సమావేంలోనైనా రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేసేలా ప్రకటన వస్తోందని ఆశతో ఎదురు చూస్తున్నారు. మొదటి ప్రాధాన్యత రంగంగా గుర్తించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. ఇప్పటికే దుక్కలు పొతం చేసుకొ< రైతులు అదునుకోసం ఎదురు చూస్తున్నారు. ఆధునిక వ్యవసాయం , అధిక దిగుబడుల కోసం అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పంట సాగుకు అవసరం అయిన ఖరీఫ్ ప్రణాళిక నేటికి సిద్ధం కాలేదు. యంత్రీకరణ, రైతు బందు, సబ్సిడీ విత్తనాల విషయంలో ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు రాలేదు. అకాల వర్షాలు కంరిసితే... రైతులు సాగుపై ఎటువంటి దృష్టి పెట్టాలో అవగహన కల్పించడం లేదు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 17 లక్షల ఎకరాలు సాగయ్యేది. పెరిగిన వనరుల దృష్ట్యా 23 లక్షల ఎకరాలక< పైగానే సాగవుతోంది. పెరుగుతున్న సాగును దృష్టిలో ఉంచుకొ< రైతులకు సహకరించాల్సింది పోయి ఇప్పటికీ ఖరీఫ్‌పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేక పోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాగు ప్రణాళిక ఏది..?

జిల్లాలో ఖరీఫ్ సమయం సమీపిస్తున్నా... రైతులక< ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదు. ప్రతి ఏటా సాగు వ్యయం రెట్టింపు అవుతోంది. విత్తనాలు, కూలీలకు ఎరువులతో పాటు దుక్కులు చదును చేయడానికి ఎకరాకు రూ. 50 వేలకు పైగానే అవుతోంది. ఆధునిక వ్యవసాయానికి యంత్రాల అవసరం ఎంతైనా ఉంది. ట్రాక్టర్లు, హార్వేస్టర్‌తో పాటు పంట చేతికి వచ్చే సమయంలో అనేక పరికరాలను ఉపయోగిస్తారు. రైతులకు యంత్రీకరణ పరికరాలు ఉపయోగించాలని చెబుతున్నారు తప్పా వాటిని సబ్సిడీల ద్వారా సరఫరా చేయడం లేదు. ముఖ్యంగా ప్రతి ఏటా రైతు బంధు జూన్ మోదటి వారంలోనే ఇచ్చేవారు. ఈసారి రబీలో వేయాల్సిన డబ్బులే ఇప్పటి వరక< జరిపారు. ఇక ముందు వేస్తారో కూడా తెలియదు .రైతు బందు వస్తే... పెట్టుబడులక< కొంత ఊరట కలిగేది. వీటితో పాటు కోర్టు కేసులు, హత్యలు, వివాస్పద భూములక< రైతుబీమా ఇవ్వకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముఖ్యంగా పెరిగిన పెట్టుబడుల కనుగునంగా పంట రుణాలను సైతం పెంచాల్సి ఉంది ఇప్పటి వరకు రైతుకు సంబంధించిన పథకాలు ఏవీ అందలేదు.



రేపటి కేబినేట్‌లో ..

రేపు తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరుగనుంది. ఖరీఫ్ ప్రారంబంలో జరిగే సమావేశానికి ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా మంత్రి మండలిలో వ్యవసాయ రంగంపై చర్చించి రైతులకు ఇచ్చే రాయితీలు, సబ్సిడీ విత్తనాలు, యంత్రాలు, రైతు బందు వంటివి చెల్లించడంలో నిర్ణయాలు తీసుకుంటారని రైతు సంఘం నాయకులు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక వ్యవసాయానికి అనుకూలంగా నిధులు విడుదల చేయాలని అంటున్నారు.

ఖరీఫ్ సాగుపై అధికారులు దృష్టి సారించాలి..

ఇప్పటికే రైతులు దుక్కులు దున్ని ఖరీఫ్ సాగుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా అకాల వర్షాలు పడితే ముందస్తు విత్తనాలు వేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా రైతులకు విత్తనాలు ఏ సమయంలో వేయాలో అవగహన కల్పించాలి. రాయితీలు, సబ్సిడీలు, రైతు బందు వంటివి ఇవ్వాలి. లే<చో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడి రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.

- బాల్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ .

ఇప్పటివరకు ఖరీఫ్ ప్రణాళికలో యంత్రాలు గురించి రాలేదు...

మాక< పోయిన సారి వచ్చిన (బందనలే ఉన్నాయి. కొత్తగా ఏమీ రాలేదు. యంత్రీకరణ, విత్తన సబ్సీడీలు ఏమీ లేదు.జీనుగక< 60 శాతం సబ్సిడీ ఉంది. విత్తనాలు సైతం అందుబాటులో ఉన్నాయి. పంట రుణం, రైతు బందు వంటి వాటి< రేపు జరగబోయే మంత్రి మండలి సమావేశంలో (ర్ణయం జరిగే అవకాశాలు ఉన్నాయి.

- వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి మహబూబ్‌నగర్.

ఎన్నికల ముందు ఓ మాటా..
ఎన్నికల తర్వాత ఓమాట : బీఆర్ఎస్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆరోపించారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఒక మాట.. వచ్చినా తరువాత ఒక మాట మాట్లాడుతున్నారని ఆరోపించారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం మాట కట్టారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రతి కింటాల్ కి రూ. 500 బొనిస ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులని మోసం చేయడమేనని అన్నారు . "సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించింద"న్నారు. రైతులకి కరెంటు సరిగ్గా ఇవ్వక.. సాగునీరు లేక పంటలు ఎండినయ్.. అంతో ఇంతో చేతికి వచ్చిన పంట కూడా కొనుగోలు చేయడం లేదు. గతంలో కల్లాల వద్దకి పోయి పంట కొనుగోలు చేసే వాళ్ళం.. ఇవ్వాళ రైతులు మార్కెట్ కి ధాన్యం తీసుకువచ్చినా కొనుగోలు చేయడం లేదన్నారు. పండించిన పంట కొనుగోలు చేయనందుకు వర్షానికి పంట తడిసి మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినా హామీని నిలబెట్టుకోవాలి.. రైతులకి న్యాయం చేసేవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నరేందర్, గణేష్, గిరిధర్ రెడ్డి, అహ్మదుద్దిన్,రాజేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జంబులయ్య, కొండలక్ష్మయ్య, గోపాల్ యాదవ్, చెన్నయ్య లావణ్య, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌ను కలసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



నవ తెలంగాణ - వెల్దండ

మాజీ రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ లోనీ ఆయన స్వగృహంలో ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ , శ్రీశైలం మల్లికార్జున అన్న సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ ను శాలువాతో సత్కరించి గజమాలతో సన్మానించి జన్మదినం సందర్భంగా కేకును కట్ చేయించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ , తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు బలుస శ్రీరాములు, నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్ , వెల్దండ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పు అంజనేయులు తదితరు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ..
కనీస వేతనాలు అమలు చేయాలి

- తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న



నవతెలంగాణ - హన్వాద

మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ మండల స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బీ నాగన్న హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు పని గంటలు ఎక్కువ అయినాయని వేతనాలు తక్కువ ఇవ్వడం జరుగుతుందని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు . గత అరు నెలల నుంచి గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ కార్మికులకు జీతభత్యాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కార్మికులకు సేఫ్టీ కిడ్స్ ఇవ్వడంలేదని అన్నారు. దీనిపై రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో పూర్తిస్థాయిలో సమస్యలపై అధ్యయనం చేయడానికి తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ నిర్ణయించడం జరిగిందని అన్నారు. కార్మికుల కనీస వేతనాలు డీలర్ పేమెంట్స్ గూర్చి గ్రామ పంచాయతీ కార్యదర్శి మండల పరిషత్ అభివృద్ధి అధికారి , జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రాలు అందజేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే చట్టపరమైన చర్యలకు హైకోర్టులో ఫీల్ వేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి బాలకృష్ణ మండల కార్యదర్శి శ్రీనివాసులు గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు గొర్రెల మృతి

నవతెలంగాణ - తెలకపల్లి



విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం.. మండల పరిధి లోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బేగిని నాగ మల్లయ్యకి చెందిన గొర్రెలు గురువారం సాయ ంత్రం పొలం నుంచి ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు గ్రామంలో ఉన్న సింగల్ ఫేస్ బుడ్లలకు రెండు గొర్రెలు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు పరిశీలించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : రత్నగిరి ఫౌండేషన్



నవతెలంగాణ - పెంట్లవెల్లి

తెలంగాణ రాష్ట్ర టూరిజం సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు.. రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు నియోజకవర్గంలోని పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు ఉపాధ్యాయులతో కలిసి పెంట్లవెల్లి మండలం, కొండూరు గ్రామంలో పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలో కావలసినటువంటి మౌలిక సదుపాయాలు వసతులను ఉపాధ్యాయులు రత్నగిరి ఫౌండేషన్ సభ్యులకు తెలియజేశారు. సమస్యను త్వరగా పరిష్కరిస్తామని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధిలోకి తెచ్చి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు రత్నగిరి ఫౌండేషన్ తరపున అందిస్తామని వారు అన్నారు.

పిడుగు పడి.. పాడి పశువుల మృతి



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ధ్యాప అమరేందర్ కు చెందిన పాడి ఆవు , నెంట శీనుకు చెందిన పాడి ఆవు గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా పిడుగు పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే.. పెద్దాపూర్ గ్రామానికి చెందిన అమరేందర్ , శ్రీనులు వ్యవసాయ పొలంలో పాడి ఆవు లను కట్టివేసి ఉంచారు. ఉరుములు మెరుపుల తో కూడిన వర్షంతో పిడుగులు పడి అక్కడే ఉన్న పాడి ఆవులు మృతి చెందినట్లు పేర్కొన్నారు. సుమారు పాడి ఆవుల విలువ రూ. 70 వేల చొప్పున రూ 1.40 లక్షలు ఉంటుందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని రైతులు కోరారు.

వెల్దండలో భారీ వర్షం..

- ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం పడింది. దీంతో గత కొన్ని రోజులుగా ఎండ వేడిని , ఉక్క పోతతో ఉన్న మండల వాసులకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉపశమనం చేకూర్చింది. గత పది రోజులుగా అక్కడక్కడా వర్షాలు పడుతున్న మండలంలో మాత్రం చిరుజల్లులకే పరిమితమయ్యాయి. ఒక్కసారిగా సాయంత్రం వేళలో భారీ వర్షం కురవడంతో వాతావరణ పూర్తిగా చల్లబడడంతో పాటు గాలి వాన బీభత్సానికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. రోడ్ల వెంబటి అక్కడక్కడ చెట్లు విరిగిపడడంతో ప్రయాణికులకు సాయంత్రం వేళలో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది.

బ్రెయిన్ డెడ్.. ఐదుగురి జీవితాల్లో వెలుగు




నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి నియోజకవర్గం శ్రీరంగాపురం మండలం కంబలాపురంలో ఓ తల్లి తాను చనిపోయి మరో ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపింది. లక్ష్మీ దేవమ్మ(42) ఈనెల 5న కొడుకుతో కలిసి బైక్‌పై వెళ్తుండగా మరో వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆమె నిమ్స్‌లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌తో చనిపోయారు. ఈ క్రమంలో జీవన్ దాన్ వైద్య బృందం ఆమె భర్త, కుటుంబీకులకు అవయవ దానంపై అవగాహన వారు అంగీకరించడంతో ఐదుగురి జీవితాల్లో వెలుగులు నిండాయి.

పదివేల మెజార్టీతో గెలుస్తాం..

- మండల అధ్యక్షులు రహమతుల్లా



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పట్టం కడతారని ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు పతకాలకు ప్రజలు ఆకర్షితులై, అదే విధంగా ఆత్మకూరుకు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ మొదలగు వాటిపై ప్రజలు ఆసక్తి చూపి ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేశారని, కావున పదివేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



కరెంటు షాక్‌తో ఎలక్ట్రిషన్ మృతి

నవతెలంగాణ - పెబ్బేరు

కరెంట్ షాక్‌తో ఎలక్ట్రిషన్ మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటిక్యాల మండలం పుటాన్ దొడ్డికి చెందిన బంగి నరసింహ(35) అనే వ్యక్తి ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి దగ్గర ఉన్న స్నేహ ఫామ్స్ కంపెనీలో ఎలక్ట్రిషన్‌గా గత రెండు సంవత్సరాల నుండి పని చేస్తున్నట్లు అతని భార్య బంగి పల్లవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. బుధవారం సాయంత్రం కంపెనీ దగ్గర స్తంభం దగ్గర కరెంటు సమస్య ఉన్నందున కరెంటు స్తంభం పైకి ఎక్కడంతో కరెంట్ షాక్ తగిలి ఎడమ చేయి కాలిపోయి కింద పడడంతో తలకు బలమైన గాయం కావడం వల్ల అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. బంగి నరసింహతో తనకు ఏడు సంవత్సరాల క్రితం వివాహమైందని, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారని, భర్త మృతిపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని పల్లవి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారిస్తాం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలో కల్వరాల గ్రామంలోని 10 వార్డులో నెలకొన్న సమస్యలు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకులు కల్వరాల నరసింహ అన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గుట్ట పైకి సీసీ రోడ్లు లేవని, తాగునీటి సమస్య ఉందని, మినీ ట్యాంకు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

షెడ్యూల్డు కులాల వసతి గృహాల్లో చదువుకుంటూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇకముందు కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ఆశీస్సులు అందజేసారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరుకొండ మండల వాసికి డాక్టరేట్..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ కు డాక్టరేట్ డిగ్రీ రావడం అభినందనీయమని మండల ప్రజలు, పల్లి గ్రామస్తులు అన్నారు. గురువారం పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వనపర్తి పిజి సెంటర్‌లో మైక్రో బయాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్‌కు పాలమూరు విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ విభాగం నుండి అత్యున్నత డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు.

విజయ్ కుమార్ ప్రాథమిక విద్యను ఊరుకొండ పేట మండలంలోని నర్సంపల్లి గ్రామంలో హై స్కూల్ విద్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉరుకొండ పేట ఇంటర్మీడియట్ విద్య ఉషోదయ జూనియర్ కాలేజీ కల్వకుర్తి మరియు బిఎస్సి డిగ్రీ డాక్టర్ బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల యందు పూర్తి చేసి, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ పాలమూరు విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేసి, అధ్యాపక వృత్తిలో 12 సంవత్సరాల అనుభవం గడించి, తెలంగాణ ప్రభుత్వం నిర్వహించినటువంటి సెట్ ఎగ్జామినేషన్ పాసై, తద్వారా పాలమూరు యూనివర్సిటీ మైక్రోబ యాలజీ విభాగం నందు పీహెచ్‌డీ అడ్మిషన్ పొందడం జరిగింది.

పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి గారి పర్యవేక్షణలో రెమిడీయేషన్ స్టడీస్ ఆన్ ఫిజికో కెమికల్ మరియు మైక్రో బయోలాజికల్ అనాలసిస్ ఆఫ్ వాటర్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ పెద్ద చెరువు మహబూబ్‌నగర్ అని అంశంపై పరిశోధన పూర్తి చేసి పాలమూరు విశ్వవిద్యాలయం నుండి అత్యున్నత డిగ్రీ అయినటువంటి పీహెచ్‌డీ పొందాడు.

ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్‌బీ. లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్టర్ ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజ్‌కుమార్, సూపర్వైజర్ డాక్టర్ డి.మధుసూదన్ రెడ్డి అభినందించిన్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా విజయ్ కుమార్‌ను తల్లిదండ్రులు, భార్య అన్న పాండుగౌడ్, నర్సంపల్లి గ్రామం నుండి తొలి విద్యావంతుడు తొలి డాక్టర్ అయినటువంటి విజయ్ కుమార్‌ను గ్రామ పెద్దలు అభినందించారు.

డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- డెంగ్యూ మహమ్మారిని అరికడదాం
- అవగాహన ర్యాలీ చేపట్టిన వైద్య సిబ్బంది
- మాట్లాడిన డాక్టర్ భవాని రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దరి చేరకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎలాంటి నీరు నిల్వ గానీ, కొబ్బరి చిప్పలు గానీ, పాత టైర్లు గానీ లేకుండా చూసుకోవాలని సూచించారు. కూలర్లు వాడే వారు ఎప్పటికప్పుడు అందులో నీటిని మారుస్తూ శుభ్ర పరచుకోవాలని చెప్పారు. పగటి పూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ఎవరికైనా జ్వరం వస్తే ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌ఓ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఘనంగా జాతీయ డెంగు నివారణ దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆస్పత్రి నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శబరి, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంట్లో హౌస్‌లో, డ్రమ్ముల్లో నీటిని నిలువ ఉందా కుండా చూసుకోవాలని, డెంగ్యూ వ్యాధి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గురువారం తిప్పుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆస్పత్రి నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నినాదాలుతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాధి దోమలనుంచి వస్తుంది. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వసంత, హోమియోపతి హెల్త్ అధికారి డా.గీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేష్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం పెబ్బేరు పట్టణములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలచే జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుధారాణి, డాక్టర్ ఝాన్సీరాణి, హోమియోపతి వైద్యాధికారి డాక్టర్ భారతి, హెల్త్ సూపర్వైజర్స్ సూర్య నారాయణ, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్‌లు రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు వెంకటమ్మ, శారద, జయశ్రీ, మౌనిక, బ్రీడింగ్ చెక్కర్ నరసింహ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : డెంగ్యూ మహమ్మారిని అరికడదామని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మదనాపురం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది చేత అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యాధి నివారణ అనేది ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమన్నారు. వర్షాకాలం సంభవిస్తున్న నేపత్యంలో ఇండ్ల పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా ఉండాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యే క శ్రద్ధ చూపాలన్నారు. డెంగ్యూ అనేది దోమ కాటు వలన సంభవిస్తుందని, రోగ నిరోధక శక్తిని అందించకుండా ప్రమా దాన్ని పెంచుతుందన్నారు. వ్యాధి వ్యాప్తి చెందడానికి గల కారణాలు అధిక జ్వరం, తలనొప్పి, వికారం, కీళ్ల కండరాల నొప్పులు, చర్మంపై దుద్దుర్లు, కడుపు నొప్పి, వాంతులు ఉండొచ్చని గుర్తు చేశారు. అలాంటి లక్షణాలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. డెంగీని అరికట్టాలంటే దోమలు వృద్ధి చెందకుండా అరికట్టలన్నారు. నిలిచిపోయిన నీటిని తొలగించడం తో పాటు పొడవాటి దుస్తులను ధరించాలని, కిటికీలకు దోమ తెరలను వాడుతూ పలు సూచనలు పాటిస్తే అరికట్టవచ్చని వెల్లడించారు.

కార్యక్రమంలో డాక్టర్ ముజాఫర్, డాక్టర్ రతన్ కుమార్, మండల హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, హెల్త్ అసిస్టెంట్ సురేష్ గౌడ్, వైద్య సహాయక అధికారులు నర్మద, యశోద, శ్రీదేవి, వనజ, డీఈఓ విజయ్, శ్రీకాంత్, అయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



వనపర్తిలో..



పెబ్బేరులో..



వీపనగండ్లలో..



ఆత్మకూరులో..



మదనాపూర్‌లో..

పెండింగ్ వేతనాలు చెల్లించండి

- జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ రంగారావుకు వినతి

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ రంగారావుకు ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ వనపర్తి జిల్లా ఆసుపత్రి కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని, 2022 ఆగస్టు నెల బకాయి పడ్డ జీతాలు వెంటనే చెల్లించాలని, వేతనల పే స్లిప్స్ ఇవ్వాలని, పిఎఫ్ కటింగ్స్ సరిగా చేయడం లేదని ప్రభుత్వం చెల్లించాల్సిన 12 శాతం వాటా కూడా కార్మికుల జీతం నుంచే కట్ చేయడం సరైనది కాదని అన్నారు. రూ.15,600 వేతనంలో పీఎఫ్ కటింగ్ పోను 12093 రూపాయలు రావాల్సి ఉంటే కేవలం రూ.11,500 మాత్రమే చెల్లిస్తున్నారని, ఈఎస్ఐ కార్డులు నేటికీ లేవని ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, ఇంకా చాలామందికి గుర్తింపు కార్డులు లేవని గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, స్వీపర్స్, పేషెంట్ కేర్, ఎలక్ట్రిసిటీ, సెక్యూరిటీ గార్డులు తదితర కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన వేతనం రూ.15,600 టేక్ హోమ్ శాలరీ రూ.12,093 ఇప్పించాలని, చెల్లించని కాంట్రాక్టు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, పాత కార్మికులను తొలగించి వివిధ శాఖలతో కొత్తవారిని నియమించుకుంటున్నారు. ఇది సరైనది కాదని వాటిని ఆపాలని



డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల వేధింపులు అరికట్టాలన్నారు. ఐడి కార్డు, యూనిఫామ్, గ్లౌజులు, షుస్ ఇతర పరికరాలు సరిపడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.లింగం శెట్టి, జిల్లా కార్యదర్శి ఎం.సాయి బాబు, జిల్లా కోశాధికారి జలాల్, జిల్లా ఉపాధ్యక్షులు వి.నరేందర్, నాయకులు భరత్, కళావతమ్మ రమేష్, రవి, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వకపోవడం అన్యాయం

- ఎన్నికలు ముగిసిన వెంటనే కాంగ్రెస్ మోసం బట్టబయలు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

పెబ్బేరు : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మరో గ్యారంటీ ధాన్యం కొనుగోలుపై బోనస్ మాట మార్చినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యములో సుభాష్ చౌరస్తా నందు రైతులకు మద్దతుగా పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి, దిలీప్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలు ఒక్కొకటిగా బయట పడుతున్నాయి అన్నారు..ఇప్పటికే రైతులకు రుణ మాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ఇవ్వకుండా రైతులను హరిగోస పెడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఎన్నికలకు ముందు దాన్యంపై క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని కేవలం సన్నా వడ్లకు మాత్రమే ఇస్తామ ని మెలిక పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ప్రతిగింజ మద్దతు ధరతో కొంటామని వరికి 500 బోనస్ మొక్క జొన్నలకు 330, చెరుకుకు 850, పప్పు దాన్యాలపై 300 నుండి 500 వరకు, పసుపు, మిరిచికి 800 బోనస్ ఇస్తామని చెప్పి పరిస్థితులపై అధ్యయనం చేయాలని కేవలం సన్నాలకే బోనస్ ఇస్తామనడం రైతులను నట్టేట ముంచడమేనన్నారు. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకపోగా రైతులపై కక్ష్య కట్టి వేదించడాని బీఆర్ఎస్ ఖండిస్తుంది. రైతులకు ఇచ్చిన మాట



ప్రకారం ప్రత్తిగింజ మద్దతు ధరతో కొని క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల మద్దతుతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడుగు శాంతన్న, వేణుగోపాల్, సాయి రెడ్డి, వెంకటన్న గౌడ్, బీచుపల్లి, సంబు రాము, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మే 17, 2024 | www.navatelangana.com



పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

- కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో 11వ వార్డులో జరుగుతున్న కల్వర్టు పనులను మంత్రి జూపల్లి ఆదేశానుసారం కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను వేగవంతం చేసి వార్డులో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. అదే విధంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల శివ, రాము, సాంబ, సునీల్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు ఉన్నారు.

రత్నగిరి ఫౌండేషన్ మరో అడుగు

- రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మ తేజ



నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల ఆధునికరణలో భాగంగా కొల్లాపూర్ మండల పరిధిలో గల సింగోటం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకై రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి సందర్శించడం జరిగింది.


19న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

నవతెలంగాణ - కందనూలు

జూన్ నెల 6, 7 తేదీలల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో నిర్వహించే 10వ తెలంగాణ స్టేట్ సీనియర్ (పురుషులు, మహిళలు), యూత్, (అండర్ -18 బాలురు, బాలికలు) కిడ్స్ (అండర్-8, 10, 12 ఏళ్ల బాలురు, బాలికలు) 100 మీటర్లు, 400 మీటర్లు, (అండర్-14, 16, అండ్ 20ఏళ్ల బాల బాలికలు) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024, మీట్‌ల కొరకై కల్వకుర్తి సమీపాన గల సీబీఎం కళాశాల మైదానంలో ఈనెల 19న ఉదయం 9గంటలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తెలంగాణ స్టేట్ మీట్స్ కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ తేదీ ఈనెల 19 ఉదయం 9గంటలకు హాజరు కావాలని కోరారు. మిగతా వివరాలకు కోచ్ : 91628146800 4 సంప్రదించాలని కోరారు.

వాయుసేనలో అగ్ని వీరు వాయుగా చేరుటకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కందనూలు



భారత వాయుసేనలో అగ్ని వీరు వాయుగా చేరుట కొరకు అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయవలసిందిగా కోరడమైనది. రిక్రూట్మెంట్ ర్యాలీని జూలై 3 నుండి 12 వరకు ASC.FORCE STATION, KARPUR (UTTAR PRADESH), 7 ASC, NO.1 CUBBON ROAD, BENGALURU (KARNATAKA) నందు నిర్వహించబడుతుంది. అవివాహిత పురుష, మహిళా అభ్యర్థుల తేదీ 02-01-2004 నుండి 02-07-2007 మధ్య జన్మించి ఉండవలెను. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన స్కూల్ లేదా బోర్డు నుండి పదో తరగతి లేదా మెట్రోకులేషన్ పాస్సై ఉండవలెను. సంగీతం నందు సర్టిఫికెట్ కలిగి ఉండవలెను. సంగీతం నందు శృతిలయ కలిగి ఉండి పూర్తి గీతాలను గానం చేసే నైపుణ్యం కలిగి ఉండవలెను. ఈ వాయిద్యంలలో వెబ్‌సైట్‌లో చూపబడిన సంగీతంలో కూడా ప్రావిణ్యత కలిగి ఉండాలి. మే 22 నుంచి జూన్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ఇట్టి అవకాశాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలోని అవివాహిత పురుషులు, మహిళా అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి వి.సీతారాం తెలిపారు. ఇందుకు కావాల్సిన అర్హతలు, ఇతర పూర్తి వివరాలకై http://agnipathvayu.cdac.in నందు సంప్రదించగలరు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించండి

- జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్



నవతెలంగాణ - కందనూలు

జిల్లాలో నెలకొన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. గురువారం కొల్లాపూర్ చౌరస్తాలోని ఐడీఓసీ కాంప్లెక్స్‌లో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారికి వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల ప్రకటన రానందున నాగర్‌కర్నూల్ జిల్లాలో నిరుద్యోగులు పెరుగుతున్నారని, వారి జీవనోపాధిపై ప్రభావం పడుతుందన్నారు. వికలాంగులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకులోన్స్ మంజూరు చేసే విధంగా తమరు కృషి చేయాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లోన్‌లు మంజూరు లోను కూడా వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు మేజర్ గ్రామపంచాయతీలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కూడా ఐదు శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో వికలాంగులు వెళ్లడానికి అనుకూలమైన రాంపులు నిర్మించాలన్నారు. ఇది జిల్లా కేంద్రం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు కొనసాగించాలన్నారు. గత ప్రభుత్వం వికలాంగులకు మంజూరు చేసిన బ్యాటరీ మోటార్ సైకిల్, బ్యాటరీ వీల్ చైర్స్, ఫోర్ జి స్మార్ట్ ఫోన్, లాప్‌టాప్స్ త్వరగా అందజేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్‌లో భాగంగా ప్రతి ప్రభుత్వ కళాశాల, గురుకుల పాఠశాలలో కూడా ఐదు శాతం రిజర్వేషన్ పాటించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, వికలాంగుల జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా

- పీఏసీఎస్ డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ- తెలకపల్లి

నిరంతరం రైతుల అభ్యున్నతికి వారి మేలుకు కృషి చేస్తానని సింగిల్ విండో డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రంలో హమాలీల కొరత ఉందని రైతులు చెప్పడంతో వెంటనే వారికి ఫోన్ చేసి రప్పించి రైతుల వద్ద కొనుగోలులను ఎలాంటి విరామం లేకుండా చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి కొనుగోలు పనులు వేగవంతంగా చేసి రైతులకు ఇబ్బందులు కాకుండా చూడాలని కోరారు. అకాల వర్షాలు వస్తే వరి ధాన్యం తడిసిపోయి రైతులు నష్ట పోయే అవకాశం ఉందని సంబంధిత అధికారులు, సిబ్బంది వరి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ నరసింహ, వివో ఏలు పరహాద్ బేగం, రైతులు వీరారెడ్డి, నిరంజన్ రెడ్డి, తిరుపతయ్య, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

ప్రమాదాలు, ఆత్మహత్యలు..

వెలుగు చూడని నిజాలు, అనుకూల కేసులు

- న్యాయం ఆలస్యం అవుతుందనా..?
- చట్టాల పట్ల అవగాహన కల్పించాలి
- బయటపడని ఎన్నో నేరాలు
- తప్పుకు శిక్ష పడాలి కనువిప్పు కలగాలి

> 'గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా నిత్యం ఎక్కడో ఒక చోట నేరాలు, ఘోరాలు జరుగుతూనే ఉంటాయి. కుటుంబ కలహాలని.. రోడ్డు ప్రమాదమనీ.. అప్పుల బాధతో అని.. పాత కక్షలు, భూ తగాదాలని.. ప్రేమలు విఫలమైనాయని.. అక్రమ సంబంధాలు, అనారోగ్యం తట్టుకోలేక అని.. మరేవో కారణాలు ఎన్నో సంఘటనలు జరిగిపోతుంటాయి. పత్రికల్లో, టీవీల్లో.. తదనంతరం కేసులు నమోదు అవుతాయి. కానీ వీటన్నింటికీ సంబంధించి వాస్తవాలు బయటపడుతున్నాయా? అసలు నిజం ఇదే అని తెలిసి కూడా ఇరు వర్గాలకు అనుకూలమైన కేసులే నమోదు అవుతున్నాయని చెప్పవచ్చు. లేదా ఇరువు వర్గాల వారికి జరిగిందేదో జరిగిపోయింది తిరిగి తేలేముగా అంటూ మధ్యన పెద్ద మనుషులు రాజీ కుదుర్చడం మామూలే..' అంటున్న అంశంపై నవతెలంగాణ కథనం..

నవతెలంగాణ - బల్మూరు



న్యాయం ఆలస్యం అవుతుందేమో మాకు న్యాయం జరుగుతుందో లేదో అని అనుమానంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ సంఘటనలో ఇరువర్గాల వారు రాజీ కుదుర్చుకోవడమే పరిపాటిగా మారిందంటున్నారు ఆ గ్రామాల యువకులు, ప్రజలు. ఇందుకు ఉదాహరణ ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో పదహారేళ్ల బాలికను 25 ఏళ్ల యువకుడు ఇద్దరు ప్రేమించుకున్నారు. ఆ ఇద్దరి మధ్యన ఏమైందో తెలియదు కానీ విషం తాగి చనిపోదామనుకున్నారని.. ఒకరోజు ఆ యువకుడు విషం తెచ్చి తాగమని ఇచ్చాడు ఇద్దరం తాగుదామని నమ్మించి అమ్మాయి చేత ఒకరి చేతనే విషం తాగించాడనీ నేను కూడా తాగుతానంటూ నమ్మించి తాగినట్టుగా నటించి ఆమెను తాగేలా ప్రోత్సహించాడని తెలిసింది. ఇద్దరము ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లి పోదామని వెళ్ళిపోయి అమ్మాయి మాత్రం ఇంటికి వచ్చి విష ప్రభావం చేత కిందపడి పొరలడం చుట్టుపక్కల వారు గమనించారు. ఏమైందని అడగగా అసలు విషయం బాధితురాలు తెలిపింది. ఇదే సమయంలో ప్రేమించిన యువకుడు మళ్లీ ఇంటికి వచ్చి ఆరోగ్య కేంద్రానికి పోదాం రమ్మని చెప్పేసి బలవంతంగా తీసుకెళ్లాడు. అప్పుడు అసలు విషయం చెప్పారు. ఆరోగ్య కేంద్రం నుండి అచ్చంపేటకు అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్‌కు, నాగర్‌కర్నూల్ నుండి హైదరాబాద్‌కు తరలించిన మూడు రోజుల క్రితం అమ్మాయి మాత్రం చనిపోవడం జరిగింది. ఇంకేముంది పెద్దమనుషులు వచ్చేశారు. అమ్మాయిని చంపింది నీవే అంటూ మృతురాలి తల్లిదండ్రులకు నీకున్న రెండు ఎకరాల భూమి రాసి ఇవ్వాలంటే షరతు పెట్టారు. చేసేది లేక పొలం రాసిచ్చారని, దీంతో అసలు విషయం మరుగున పడి అమ్మాయి బలవంతపు ఆత్మహత్యగా చిత్రీకరించి కేసు నమోదు చేయించడం జరిగింది. కోర్టులు, చట్టాలు అంటే మీరు తిరగలేరు ఆలస్యం అవుతుందని ఒక అపోహతోనే ఇలాంటి కేసులు ఇలా మధ్యనే రాజీ కుదురుచుకొని అసలు విషయం బయటపడకుండా పోతుందని పలువురు వాపోయారు. ఇలాంటి సంఘటనలు ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. చట్టాల పట్ల గ్రామీణ ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చట్టాలు, న్యాయాల పట్ల కనీస అవగాహన లేకపోవడం వల్లనే గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ ఇలాంటి సంఘటనల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని ఇదే క్రమంలో రాజీ కుదుర్చుకుంటున్నారంటున్నారు. ఇలాంటి తెలిసిన సంఘటనలు కొన్ని అయితే తెలియని సంఘటనలులో లోపల రాజీ కుదుర్చుకునే సంఘటనలు మరెన్నో ఉంటాయని ఇందులో బాధితులకే ఎక్కువ నష్టం జరిగేలా పెద్ద మనుషుల తీర్పులు గాని రాజీ కుదురుచుకోవాలి గాని ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలిసిన సంఘటనలు కొన్ని అయితే తెలియని మరెన్నో సంఘటనలు బయట పడవలసిన అవసరం ఉందని అలాంటి వారికి చట్టం చేయూతనివ్వాలని న్యాయం జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇలాంటి రాజీ సంఘటనలు జరుగుతుండడం పట్లనే నిందితుడు దర్జాగా బయట తిరుగుతూ రాజకీయాలు చేస్తూ తనవైపు తప్పు దొరకకుండా, శిక్ష పడకుండా తప్పుకుంటున్నాడని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన ఎవరైనా శిక్ష పడేలా చర్యలు తీసుకున్నట్లయితే మరో సంఘటన జరిగేందుకు అంత సులభము కాదని అప్పుడే నిందితునికి కనువిప్పు కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. తప్పు చేసినవారికి శిక్ష పడే వరకు కొంత సమయం పట్టవచ్చునని అంతవరకు కొంత సమయమనం పాటించినట్లయితే నిజమైన నిందితునికి శిక్ష పడేలా చేయవచ్చుని ఈ మధ్యనే ఇరు వర్గాల వారు రాజీ కుదుర్చుకోవడం పట్ల ఇలాంటి సంఘటనలు శిక్షలు పడకుండానే తప్పుకుంటున్నారని ఇది ఎంతవరకు మంచిది కాదని పోలీసు శాఖ వారు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలలో చైతన్యం కలిగినట్లయితే చట్టాల పట్ల న్యాయాల పట్ల విశ్వాసం ఉంచినట్లయితే తగిన విధంగా తప్పు చేసినవారికి శిక్షపడేలా చేయవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

డెంగ్యూ అవగాహన ర్యాలీ

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం పాత కలెక్టరేట్ ప్రాంగణంలో డెంగ్యూ అవగహన ర్యాలీనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్ లాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగీ నివారణ కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దోమలు కుట్టకుండా చర్యలు చేపడితేనే డెంగీ నివారణ సాధ్యం. పరిసరాలు, ఇంటి చుట్టుపక్కన చెత్త, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్వే చేసి జ్వర లక్షణాలుంటే టి-హబ్ ద్వారా ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నామని, డెంగీ చికిత్సకు అన్ని ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకోవాలనీ, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్‌దాస్, డాక్టర్ నారాయణస్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, కేశవులు, నిరంజన్, రమేష్ రెడ్డి, కుమార్, కళ్యాణ్, సురేష్, రాజవర్ధన్ రెడ్డి, గిరి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



జీరో యాక్సిడెంట్ డిపోగా ఉండాలి

- రోడ్డుపైన ప్రతి ప్రయాణికుని గమనించి డ్రైవింగ్ చేయాలని
- జిల్లా రవాణా శాఖ అధికారి బాలు

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ డిపో జీరో యాక్సిడెంట్ డిపోగా ఉండాలని రోడ్డుపైన ప్రతి ప్రయాణికుని గమనించి డ్రైవింగ్ చేయాలని ఆన్ డ్యూటీలో మద్యం సేవించి డ్యూటీ చేయరాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని జిల్లా రవాణా శాఖ అధికారి ఎల్సి.బాలు అన్నారు. జిల్లా బస్ డిపోలో గురువారం మే నెల అవార్డు ఫంక్షను ఏర్పాటు చేశారు. డిపో మేనేజర్ టి.దేవరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డిపోలో పనిచేస్తున్న కండక్టర్లకు, డ్రైవర్లకు, టిమ్ము డ్రైవర్లకు, బెస్ట్ మెకానిక్‌లకు, హైయెస్ట్ ఈ పీకే డ్రైవర్లకు, కేఎంపిల్ బెస్ట్ ఈ పీకే టిమ్ డ్రైవర్లకు, బెస్ట్ మెకానికులకు ప్రశంస పత్రాలు, క్యాష్ అవార్డు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ డిపో జీరో యాక్సిడెంట్ డిపోగా ఉండాలని రోడ్డుపైన ప్రతి ప్రయాణికుని గమనించి డ్రైవింగ్ చేయాలన్నారు. ఆన్ డ్యూటీలో మద్యం సేవించి డ్యూటీ చేయరాదని సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అదేవిధంగా రోడ్డుపైన బస్సు ప్రయాణికుల కోసం బస్సు ఆపినప్పుడు లెఫ్ట్ సైడ్ ఆపుకోవాలన్నారు. వెనకాల వచ్చే వాహనాలను ఇబ్బంది కాకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి యాక్సిడెంట్ లేకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. అదే విధంగా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించినారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి నెల 16వ తారీకు రోజు నాగర్‌కర్నూల్ డిపోలో క్యాష్ అవార్డు ఫంక్షన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కండక్టర్, డ్రైవర్, టిమ్ డ్రైవర్ బాధ్యత మీద ఉద్యోగం చేస్తూ నాగర్‌కర్నూల్ డిపోను మహబూబ్ నగర్ రీజియన్‌లో అత్యధిక ఆదాయం తెచ్చి, జీరో యాక్సిడెంట్‌గా ప్రథమ స్థానంలో ఉంచుతారని ఆశించినారు. కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్‌ఛార్జి భాస్కర్, హెడ్‌గార్డు రామకృష్ణ, టీఐత్రి బాల్‌రెడ్డి, ఎడీసీలు జె.శ్రీనివాసులు పరశురాం, ఖదీర్, బాల స్వామి, యాదయ్య, ఎ.జె.ప్రకాశ్, ఉద్యోగులు వివిఎస్. నారాయణ, బాలరాజు, రవి, జబ్బీర్, పరమేష్, శంకర్ అవార్డు గ్రహీతలు కేకే గౌడ్, వసురామ్ నాయక్, కవిత, వరలక్ష్మి, బీఎస్.నారాయణ, వివి. గౌడ్, బాలేమియా, ఎస్‌పి.రెడ్డి పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తలకు రెమ్యూనరేషన్ డబ్బులు చెల్లించాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత

నవతెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మే 13న నిర్వహించిన లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఎన్నికల విధులలో పాల్గొన్న వారికి రెమినరేషన్ చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత అన్నారు. గురువారం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 30న నిర్వహించిన శాసనసభ ఎన్నికలు, మే 13న నిర్వహించిన లోక్ సభ ఎన్నికలలో విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలతో డ్యూటీలు చేయించుకొని రిమునరేషన్ డబ్బులు చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎన్నికల విధులలో పాల్గొన్న వివిధ రంగాల అధికారులకు మాత్రం డబ్బులు చెల్లించిన ప్రభుత్వం కిందిస్థాయి ఆశ అంగన్వాడీ గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు మాత్రం రేమనరేషన్ చెల్లించకుండా అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వివరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, శ్రీదేవి, శివ లీల, కృష్ణవేణి, భాగ్యమ్మ అలివేల, శివ లీల, వసుంధర, వరలక్ష్మి, గౌరమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



'వ్యక్తిగత గొడవలకు రాజకీయం రంగు పూయొద్దు'

నవతెలంగాణ - అచ్చంపేట

పట్టణంలోని సాయినగర్‌లో వ్యక్తిగత కారణాల తో జరిగిన సంఘటనను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు రాజకీయం రంగు పూయడం కరెక్ట్ కాదని కాంగ్రెస్ నాయకులు మీసాల విజయ్, పోలే రవి కుమారులు అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నిజ నిజాలు నిర్ధారించుకొని నిందలు వేయాలి కానీ, రాజకీయ కక్ష సాధింపులతో మాట్లాడడం సరైనది కాదన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణపైన బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఈ ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిపైన వ్యక్తిగత ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు తగదన్నారు. గువ్వల బాలరాజుకు 10ఏండ్ల పాలన లో అధికారంలో ఉండి ఇప్పుడు అధికారం కోల్పోవడంతో నియోజకవర్గంలో అరాచకాలు, నియంతృత పోకడలు సృష్టించడం సరికాదన్నారు. అందుకే 50వేల పైచిలుకు మెజార్టీతో వంశీకృష్ణ గెలిపించారని గుర్తు చేశారు. తనకు ప్రాణహాని ఉంటే చట్టం ప్రకారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు కదా...? అధికారం కోల్పోయకా గువ్వల బాలరాజుకు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు.





కల్వకుర్తిలో గంటన్నర దంచి కొట్టిన వర్షం

- ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో దద్దరిల్లింది

నవతెలంగాణ - కల్వకుర్తి

కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో అకాల వర్షం దంచి కొట్టింది. గురువారం సాయంత్రం 5:30గంటలకు ప్రారంభమైన వర్షం 7గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో వర్షం రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నిన్న, మొన్నటి వరకు ఎండల వేడిమితో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఈరోజు కృష్ణ అకాల వర్షం కాస్త ఉపశమనాన్ని ఇచ్చింది. ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో పట్టణంతో పాటు గ్రామాలలో సైతం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మే నెల అర్ధ మాసంలో భారీ వర్షం కురవడంతో రైతులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. దుక్కులు దున్ని పంటలు సాగు చేయడానికి సిద్ధం చేసే అవకాశం లభించిందని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. విద్యుత్తు డిమాండ్ పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉంది.

బీసీలకు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సముచిత న్యాయం

నవతెలంగాణ - కందనూలు



బీసీలకు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో గత ప్రభుత్వం సీఎం కేసీఆర్ 34శాతం 18శాతానికి రిజర్వేషన్లు కుదించి కనీసం గ్రా మీణ ప్రాంతంలో కూడా బీసీలకు రాజ్యాధికారం లేకుండా చేశారు. బీసీలకు అన్యాయం చేశారు. కాబట్టి రేవంత్ రెడ్డి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతాను అన్నాడు. కాబట్టి అతనికి బీసీ పొలిటికల్ జేఏసీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని త్వరలో కలిసి బీసీల సమస్యలపైన చర్చించి జనాభా ధమాషా ప్రకారం రిజ ర్వేషన్లు ఇవ్వాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేస్తామని బీసీ పొలిటి కల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రాచీన కళలను కళాకారులను ప్రోత్సహిస్తా..

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రాచీన కళలను కళాకారులను ప్రోత్సహించడంలో తన వంతు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తానని.. కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామంలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత నాటక ప్రదర్శనకు ద్యాప నిఖిల్ రెడ్డి తనవంతు సహాయంగా రూ.10,116 ఆర్థిక సాయాన్ని రేణుక ఎల్లమ్మ భక్త బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతరించిపోతున్న ప్రాచీన కళలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. కలలను, కళాకారులను ప్రోత్సహించడంలో నేను ముందుంటానని ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో శైబజ్, రాజు, జంగయ్య, కృష్ణ, అశోక్, రమేష్, శ్రీశైలం, భాస్కర్, అంజనేయులు, నాగరాజు, తదితరులు ఉన్నారు.

24 న మల్టీ స్పెషాలిటీ నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 24వ తేదీన పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన రసింహ వస్తున్నట్లు డాక్టర్ ప్రసాద్ శెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని మల్టీస్పెషల్టి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ శెట్టి ఆహ్వానించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ శెట్టి మాట్లాడుతూ విశిష్ట అతిథులుగా నారాయణపేట ఎమ్మెల్యే డా.పర్ణికరెడ్డి ప్రత్యేక అతిథిలుగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణ గౌడ హాజరుహాజరు కానున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా నారాయణపేట పట్టణంలో పీఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అందిస్తుండడం గొప్ప పరిణామంగా భావిస్తున్నామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేటినుంచి 31వరకు జిల్లా వ్యాప్తంగా వర్షాలు : కలెక్టర్

నారాయణపేటటౌన్ : శుక్రవారం నుంచి ఈ నెల 31వరకు తెలంగాణ అంతటా ప్రత్యేకించి నారాయణపేట జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పండించిన వరిని రక్షించుకోవడానికి రైతులు రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పండించిన వరి గింజలు తడిసిపోని విధంగా నిల్వ చేయాలని, పండించిన వరి గింజలను కప్పడానికి టార్పాలిన్లను ఉపయోగించాలని తెలిపారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

క్రిష్ణా : భూసారాన్ని పెంపొందించే పచ్చిరొట్ట పైరైన జీలుగ విత్తనాలు రాయితీపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆగ్రో రైతు సేవ కేంద్రం గుడెబల్లూర్‌లో అందుబాటులో ఉన్నాయని కృష్ణ మండల వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు వస్తుందని, సబ్సిడీతో కూడిన 30 కిలోల1 బస్తా పూర్తి ధర రూ.1116 కు ఉంటుందని పేర్కొన్నారు. విత్తనాలు కావల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, తీసుకొని గుడెబల్లూర్ ఆగ్రో కేంద్రంలో జీలుగ విత్తనాలు పొందాలని కోరారు.

లక్ష్యాన్ని చేరుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన వరి ధాన్యం సేకరణ లక్ష్యాన్ని చేరుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఎన్ని మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారని? ఇంకా ఎంత సేకరించాల్సి ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐకేపీ, పీఎస్ ఈఎస్, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల టార్గెట్ ను పూర్తి చేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వరి ధాన్యం సేకరణ - నిర్దేశించిన లక్ష్యం పై కలెక్టర్ సివిల్ సప్లై, డీఆర్డీఏ, పీఎస్ ఈఎస్, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల వారీగా టార్గెట్ పూర్తయితే ఆయా కేంద్రాలను మూసేయాలని అన్నారు. జిల్లాలో ఇంకా 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కలెక్టర్ కు తెలిపారు. మద్దూరు, కోస్గి మండలాల నుంచి కూడా ఇంకా ధాన్యం రావాల్సి ఉందని వ్యవసాయాధికారి తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులకు అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన తేమ శాతం యంత్రాలు, టార్పాలిన్లను కేంద్రాలు మూసిన తర్వాత తిరిగి తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి బాలామణిని ఆదేశించారు. ప్రతీ సారి కొనుగోలు కేంద్రాల కోసం కొత్త తేమ శాతం యంత్రాలు, టార్పాలిన్లను కొనుగోలు చేయాల్సి వస్తుందని, ఈ సారి కేంద్రాలు మూసిన వెంటనే వాటిని తప్పనిసరిగా కేంద్రాల నిర్వహకులకు ఫోన్లు చేసి తిరిగి తీసుకో వాలన్నారు. రైస్ మిల్లర్ల సీఎంఆర్ లక్ష్యం ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు. నిర్లక్ష్యం చేసే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు ఎలా తరలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సీఎంఆర్ బియ్యానికి సంబంధించి పది శాతం కంటే తక్కువ ఏసీకే ఉన్న రైస్ మిల్లర్లకు నోటీసులు ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డీఎం దేవదాస్, డీఎస్ఓ సుదర్శన్, డీఆర్డీఓ రాజేశ్వరి, డీటీ కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీని.. ప్రారంభించిన డీఎంహెచ్ఓ



నారాయణపేటటౌన్ : జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణ నుంచి గురువారం వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారిని కే. సౌభాగ్య లక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్, వీర సావర్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ ఓ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్టి ఆడ దోమ కుట్టడంతో డెంగ్యూ వ్యాధి వస్తుందని, ఈ వ్యాధిని నివారించాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అన్నారు. దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు నీటి పాత్రలపై సక్రమంగా మూతలు పెట్టడంతో దోమలను అరికట్ట వచ్చని అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త, ఆరోగ్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించి డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా మొదడు వాపు, ఫైలేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటిపూట మాత్రమే కుట్టుతాయని డెంగ్యూ లక్షణాలు తీవ్ర జ్వరం, శరీరంపై దద్దర్లు, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, రక్తస్రావం లాంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణకై సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. శైలజ డీఐఓ, డాక్టర్ సాయిరాం ప్రాజెక్టు ఆఫీసర్ (టీబీ), బిక్షపతి డీపీఓ, డాక్టర్ బాలాజీ రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు సగరి, ఎంఎల్ హెచ్పి లు డా. శృతి, డా. నవ్య దీప్తి, డా. చందన, ఎంపీ హెచ్ ఈ ఓ లు విజయ ప్రకాష్ ,గోవింద రాజులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ భవనం వద్ద డెంగ్యూ వ్యాధి పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానీ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందె వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ ఆరోగ్య పర్యవేక్షకులు మనీమాల, నర్సిములు, ఆరోగ్య కార్యకర్తలు ,కవిత , మహేశ్వరి , సుజాత , శైలజ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నెలాఖరులోపు పాఠశాలల్లో ..

ప్రగతి పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన అభివృద్ధి నిర్మాణ పనులపై అధికారులతో నిర్వహించిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 30వ తేదీ లోపు పాఠశాలలో వివిధ నిర్మాణ, అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేస్తే, జూన్‌మొదటి వారంలో పాఠశాలలకు రంగులు వేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎన్ని నిర్మాణ పనులు మంజూరయ్యాయి..? ఎన్ని ప్రారంభించారు..? ఇంకా ఎన్ని ప్రారంభించాల్సి ఉందని కలెక్టర్ పంచాయతీరాజ్ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభించాల్సిన పనులను రెండు రోజుల్లో మొదలుపెట్టి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మరికల్ మండల కేంద్రంలోని పాఠశాలలను పరిశీలించి, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలని, వెంటనే ఆయా పాఠశాలల్లో నిర్మాణ పనులను పూర్తి చేయాలని పీఆర్ డిఈఈ ని ఆదేశించారు. మద్దూరు, కోస్గి మండలాల్లోనూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. కేజీబీవి పాఠశాలల ప్రహరీల పనులకు ఎస్టిమేట్ తయారు చేసి పనులు ప్రారంభింపజేయాలని చెప్పారు. ఊట్కూరు మండలంలోని కొల్లూరు, పెద్దపొర్ల , మొగ్దుంపూర్ పాఠశాలల్లో ప్రతిపాదించిన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. మాగనూర్ మండలంలోని వడ్వాట్ గ్రామ పాఠశాలలో ఎందుకు పనులు నిలిచి పోయాయని ఏఈ ని ప్రశ్నించారు. ఎలాంటి సమస్యలు వచ్చిన సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేసేందుకుఅధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనప కలెక్టర్ మయాంక్ మిత్తల్, డీఆర్డీఓ రాజేశ్వరి, సీపీఓ జీవరత్నం, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, మండలాల పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

యూనిఫాంను సిద్ధం చేయాలి ..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కొత్త యూనిఫామ్లను తయారు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ల తయారీపై డీఆర్డీఏ, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థుల వివరాలు, వారికి కుట్టించే దుస్తుల (యూనిఫామ్) కొలతలు సిద్ధంగా ఉన్నాయా ? అని



అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వివిధ తరగతులలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బల్క్ క్లాత్ నేడు శుక్రవారం వస్తుందని, మండలాల వారీగా ఏపీఎంలు ఆ క్లాత్ ను తీసుకుని శనివారం మాస్టర్ టైలర్లతో సైజ్ లను కట్ చేయించి ఆదివారం సాయంత్రం లోపు మహిళా సంఘాలకు అప్పగించాలని ఆదేశించారు. ఈ నెల 20 నుంచి యూనిఫాంల స్టిచ్చింగ్ (కుట్టే) ప్రక్రియను ప్రారంభించాలన్నారు. రోజూ ఎన్ని జతల యూనిఫామ్ లు కుట్టారనే వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాలలో ఎంతమంది మహిళలు టైలర్లు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్లను కుట్టడానికి వారి వద్ద కుట్టు మిషన్లు సిద్ధంగా ఉన్నాయా ? కుట్టడానికి అవసరమైన సామాగ్రి అందుబాటులో పెట్టుకునేలా అధికారులు టైలర్లకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కుట్టు మిషన్లు చెడిపోతే వెంటనే మరమ్మతు చేసేందుకు ఒక మెకానిక్ ను అందుబాటులో ఉంచాలని డీఆర్డీఓ రాజేశ్వరికి కలెక్టర్ సూచించారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యేలోపు విద్యార్థులకు ఇచ్చేందుకు యూనిఫాంలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ మాయాంక్ మిత్తల్, డీఆర్డీఓ రాజేశ్వరి, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లాకు చెందిన ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

పేదరికం, ఆకలిని పెంచుతోంది

- మతం మూఢత్వంలోకి నెట్టుతుంది
- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.హన్మేస్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

పెట్టుబడిదారి విధానం ప్రజలను రోజురోజుకు పేదరికంలోకి నెట్టుతున్నదని, ప్రజల ఆకలిని తీర్చలేక పోతున్నదని, మతం మనిషిని ప్రశ్నించే తత్వం నుంచి మూఢత్వంలోకి నెట్టి ప్రశ్నించే గుణాన్ని కోల్పోయేలా చేస్తుందని ఈ రెండిటిని ప్రజలు కూలదోయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.హన్మేస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్, భగత్ సింగ్ భవన్ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులకు గురువారం రెండోరోజు సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అధ్యక్షత వహించగా సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.హన్మేస్ రెండవ రోజు జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థి తులపై తరగతులను బోధించారు. ఈ సందర్భంగా ఎం. హనుమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాలు తమ మార్కెట్ల కోసం కొట్లాడుతున్నాయని, ఒకనాడు ద్వదృవ ప్రపంచాలుగా అమెరికా దేశం పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంటూ పెత్తనం చలయించిందని, సోవియట్ రష్యా వెనుకబడిన దేశాలవైపు నిలబడిందని, సోవియట్ రష్యా విచ్చిన్నమైన తర్వాత అమెరికా ప్రపంచ పోలీస్‌గా వ్యవహరిస్తూ ప్రపంచ సంపదను కొల్లగొట్టిందని అన్నారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా దేశాలు పోటీ పడుతున్నాయని, ఉక్రెయిన్ దేశం మా వైపు ఉండాలంటే మా వైపు ఉండాలంటూ రష్యా ఉక్రెయిన్ పై యుద్ధం ప్రకటించిందని, అమెరికా రష్యా కు వ్యతిరేంగా ఉక్రెయిన్ కు ఆయుధాలు అమ్ముతున్నదని ఈ యుద్ధంలో ఉక్రెన్ పౌరులు 35



వేల మంది చనిపోయారని అన్నారు. ఈ విషయాలు కార్పొరేటు, పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు అనుకూలమైనవి తప్పితే పేదరికాన్ని, ఆకలిని రూపుమాపేందుకు కావని అన్నారు. మనం కార్పొరేటు పెట్టుబడి దారి విధానానికై సామ్రాజ్య వాదానికి, యుద్ధాలకు వ్యతిరేకంగా, కొట్లాడాలన్నారు. మన దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి విషయాన్ని దేశభక్తి, దేవుడు, మతంతో ముడిపెట్టి పాలన కొనసా గిస్తున్నారని, దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను ఆదాని, అంబానీ లాంటి పెద్ద పెట్టుబడి దారులకు అప్ప చెప్తున్నాడని, టెలికం, ఏర్ లైన్, ఇన్సూరెన్స్, ఫుడ్ కార్పొరేషన్, ఇలాంటి వాటిని తక్కువ రేటుకు అమ్మేశాడు. ఆదానికి అప్పజెప్పిండు. వీటితోపాటు పెట్టుబడు దారులకు 10 లక్షల కోట్ల పన్ను రాయితీ ఇచ్చారని, రూ. 16 లక్షల కోట్లు రుణాలు రద్దు చేశాడని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత భారత్ ప్రపంచ ఆకలి సంచులో 94 స్థానానికి ఎగపాకిందని తెలిపారు. కరోనా సమయంలో పెట్టుబడిదారుల సంపద 40 శాతం పెరిగిందని అన్నారు. రూ. 20 లక్షల మంది కార్మికులు పనీ కోల్పోయారని, 66 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. ఇవన్నీ ప్రశ్నించిన వారిని దేశద్రోహులంటూ జైల్లో వేస్తున్నారన్నారు. హిందూ మత వ్యతిరేకులు పాకిస్తాన్, చైనా అనుకూలూరు, అంటూ ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ మతం పేరు మీద అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. విద్య రంగంలోకి కాషాయీ కరణను చొప్పించి ప్రశ్నించే తత్వం కోల్పోయేలా విద్యార్థులను తయారు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా రంగంలోకి చొరబడ్డారని, అసలైన దేశద్రోహులు మోడీ పరివారమే అన్నారు. సమస్యలను పక్కదారి పట్టించడం కోసం శ్రీరాముని పేరు మీద పరిపాలన కొనసాగిస్తున్నారు తప్పితే మరొకటి కాదన్నారు. ఈ విషయాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనలాంటి ప్రగతిశీల శక్తులపై ఉందన్నారు. అందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్మనీ నియంత హిట్లర్ ను మట్టి కర్పించిన చరిత్ర ప్రజలది, దానితో పోలిస్తే నేటి మోడీ ఎంత అని అన్నారు. మోడీకి ఆయన పెంచి పోషిస్తున్న మూఢవిశ్వాసాలను, కార్పొరేట్ శక్తులను మట్టి కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ క్లాసుల్లో మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బీ.రాము, జిల్లా నాయకులు సలీం, జయలక్ష్మి ,బోయిన్పల్లి రాము, కిరణ్ కాలేశ్వర్ యాదగిరి తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట టౌన్

లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, అధిక లాభాల కోసం ఆశపడి ఆన్ లైన్ లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించానని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి. అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు ,మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని, తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురిచేస్తారని పేర్కొన్నారు. తస్మాత్ జాగ్రత్త అని ఆన్‌లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేర గాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాం, ఫోటోలు పంపిస్తాం, యూ ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసీ అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజే స్తున్నారని పేర్కొన్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించాలని కోరారు.

విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే



మక్తల్ :ఈ నెల 18న టీటీడీ కళ్యాణ మండపం నిజామాబాద్‌లో జరగబోయే 2వ జూనియర్ ఇంటర్ డిస్టిక్ ఊషు చాంపియన్షిప్ కి అండర్ 14 బాలికల విభాగంలో బట్టి మాయ అండర్ -14 బాలుర విభాగంలో యూ. శ్రీనివాస్ ఎంపికయ్యారని కరాటే వ్యవస్థాపకుడు డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ ఫౌండర్ అండ్ స్టైల్ చీఫ్ సలాంటిన్ ఉమర్ తెలిపారు. విద్యార్థులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించి మరెన్నో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామ్ విన్నర్ సి అంబ్రేష్, వైస్ ప్రెసిడెంట్ కే అంజన్ ప్రసాద్, నారాయణపేట జిల్లా ఊషు సెక్రటరీ మొహమ్మద్ సలీం, ట్రెజరర్ అశోక్ పాల్గొన్నారు .

ఎమ్మెల్యేకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎస్.ఎం షకీల్ బామర్ది సోయల్ పెండ్లి ఈ నెల 19న మండిపాల్ లో జరిగే పెళ్లికి రావాలని ,అలాగే ఈ నెల 20న చిన్న పొర్ల గ్రామంలో జరిగే వలీమాకు రావాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రశాంత్, మహమ్మద్‌హుస్సేన్ బందేనమాజ్ నాసిర్ తదితరులు పాల్గొన్నారు.



వరి మద్దతు ధరపై బోనస్ చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం



మక్తల్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు.. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ బేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం.. వరి ధాన్యం మద్దతు ధరపై రూ. 500/- బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొలని డిమాండ్ చే శారు. తదనంతరం తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యాక్ర మంలో మక్తల్ మాజీ ఛైర్మన్లు నర్సింహా గౌడ్ ,రాజేష్ గౌడ్ ,మక్తల్ బీ ఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు "జె.చిన్నహన్మంతు ,బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు అన్వర్ హుసేన్ ,జగ్గాలి రాములు, మొగులప్ప , ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిఫ్‌కు..

దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ - జోగులాంబ గద్వాల

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్టీ అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం కోసం ఆన్‌లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 31 లోగా overseas.tribal.gov.in అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మాస్టర్స్, పీహెచ్ డీ రీసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈ ఉపకార వేతనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు

దరఖాస్తుల ఆహ్వానం

జోగు లాంబ గద్వాల : జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అబి.వృద్ధి అధికాణి శ్వేత ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు .. 2024-25 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద డే స్కాలర్స్, రెసిడె న్సియల్ పాఠశాలల్లో 1వ తరగతిలో డే స్కాలర్స్‌గా ప్రవేశం కోసం 01-06-2018 నుంచి 30-05-2019 వరకు పుట్టిన, 5 తరగతి ప్రవేశానికి 4వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్ జత చేయాలని పేర్కొన్నారు. జిల్లాకు మొత్తం 57 నాన్ రెసిడెన్సియల్ , 59 రెసిడెన్సియల్ సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు గ్రామీణ ప్రాంతాల్లో, రూ.2 లక్షల లోపు పట్టణ ప్రాంతాల వారికి ఉండాలన్నారు. కుల, ఆదాయ, రేషన్ కార్డు, 2 పాస్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండాలని చెప్పారు. బాలుర బాలికల పాఠశాలలో ప్రవేశానికి ఫారాలు 18-05-2024 నుంచి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉచితంగా పొందగలరు, దరఖాస్తులను పూర్తి చేసి స్వయంగా కార్యాలయంలో సమర్పించాలన్నారు. చివరి తేదీ 07-06-2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. మిగితా వివరాల కోసం 9603117181 7981067369 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబడడానికి కారణాలు తెలుసుకొని, వచ్చే విద్యా సంవత్సరంలోనైనా ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఫలితాలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యాశాఖ ప్రణాళిక అంశాలపై గురువారం గద్వాలలోని ఐ డీ ఓ సీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్షలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో నిలవడం సరికాదని, మంచి ఫలితాలు సాధించకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందని, కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వేధిస్తోందన్నారు. పరీక్షలకు ముందు పదవ తరగతి విద్యార్థుల పై పర్యవేక్షణ చేసేందుకు కొంత మంది ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారికి ఎక్కువ పాఠశాలలు అప్పగించడంతో కొంత సమస్య ఏర్పడిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో జూన్ నెలలోనే జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలంలో ఆయా పాఠశాలలకు ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైతే ఎన్జీవోల సహకారం తీసుకోవాలని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయా లన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడానికి కారణం ఏమిటో విశ్లేషించాలని, సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. బడి బయటి పిల్లలందరూ తప్పకుండా పాఠశాలల్లో చదువుకునేలా పోలీస్ శాఖ, బాలల సం రక్షణ విభాగం వారి సహకారం తీసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి నెల ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తమకు పంపించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో ఉండి చదువుకునే విద్యార్థుల పైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలన్నారు.



సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శ్వేత ప్రియదర్శిని, జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, డీ సీ ఈ బీ సెక్రటరీ ప్రతాపరెడ్డి, సెక్టోరియల్ అధికారులు హంపయ్య ఎస్తేరు రాణి, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఓసీ అందజేత

గట్టు : గట్టు మండలంలోని చాగదోన గ్రామానికి చెందిన కమ్మరి చిన్న ఉరుకుందుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 1:10లక్షలను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఎల్ ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ ఉపసర్పంచ్ జె వీరేష్, బతుకన్న , శేషన్న వీరేష్ రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికల్లో 255 గ్రామాలలో పోటీ

- జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్



గట్టు : వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నుంచి జోగుళాంబ గద్వాల జిల్లాలోని 255 గ్రామాలలో పోటీ చేయిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ అన్నారు.ప్రతి గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం కమిటీలు ఉండడంతో ఓటు బ్యాంకు ఉండడంతో సామాజిక మార్పుకు యువత సర్పంచులుగా అయ్యేందుకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కృషి చేస్తుందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని 255 గ్రామాలలో యువతను పోటీలో ఉంచుతామని అన్నారు. యువత సర్పంచులుగా ఎన్నికైతే గ్రామాల అభివృద్ధి జరుగడంతో పాటు సామాజిక మార్పు వస్తుందని అన్నారు.

వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని..

తహసీల్దార్‌కు వినతి



గట్టు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పిలుపుమేరకు ... ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గట్టు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గట్టు మండల అధ్యక్షులు పీ. రామకృష్ణ రెడ్డి, గట్టు మండల సింగిల్ విండో అధ్యక్షులు క్యామా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జీ మోహన్ గౌడ్, జంగం వీరేష్ స్వామి , ఎస్. రాము నాయుడు, ఏ. రాజు గౌడ, జీ. బజారి, టీఆర్ఎస్ వెంకటేష్, భాస్కర్, తెలుగు వెంకటేష్, చిట్టీయ్య, రంగస్వామి,వీరభ్రప్ప, తిమ్మప్ప, మౌల్లాలీ, తిమ్మప్ప, ,టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు వివాహ, శుభకార్యాల్లో.. ఎమ్మెల్యే

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండ లంలోని ధరూర్, ర్యాలంపాడు గ్రామాలలో జరిగిన వివాహ వేడు కల్లో.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రా మన్ గౌడు, వైస్ ఎంపీపీ వీరన్న, ఎంపీ టీసీ దౌలన్న, మల్దకల్ మండల అధ్యక్షులు వెంకటన్న, మాజీ సర్పంచ్ యాకోబ్ , బీఆర్ఎస్ నాయకులు వెంకటరామిరెడ్డి, హను మంతు నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, డీ.వై రామన్న, భాస్కర్, నరేందర్, మల్లి కార్జున్ రెడ్డి , మధు నాయకి, ప్రభాకర్, తిమ్మరాజు, బద్రి, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

- ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రేవంత్ రెడ్డి అసమర్ధ ముఖ్యమంత్రి అని, ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, స్థానిక గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ... బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాట్లాడుతూ రైతాంగం పండించిన సన్న, దొడ్డు రకం వడ్లు అని తేడా లేకుండా ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పారన్నారు. ప్రస్తుతం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేయడమే నన్నారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు రకం వడ్లనే పండిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నడని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు హామీలు నేటికీ అమలు చేయకుండా రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ రైతులను ఏడిపిస్తు ందని అన్నారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సరోజ రమేష్ నాయుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి, పూడూర్ చెన్నయ్య, సంఘాల జగదీష్ రెడ్డి, సంఘాల నర్సింహులు, నెమలికంటి సత్యం,పూడూర్ రఘు, మాజీ సర్పంచులు అశోక్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, నర్సింహ రెడ్డి, వాసుదేవుడు, బాలకృష్ణ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, శ్రీనివాసులు, రంజిత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధిక మొత్తంలో ..

వ్యవసాయ రుణాలు ఇవ్వాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ఇన్చార్జి నాబార్డ్ డీడీఎం డి. మనోహర్ రెడ్డి ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వీరితో పాటు ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున జిల్లాకు గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి కోసం అధిక మొత్తంలో రుణాలు అందించాలని సూచించారు.

రోడ్డు ఇలా.. వెళ్లేదేలా..?

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అధికార బలం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడుతున్నారు... ఇదంతా చూసి చూడనట్టు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా రోడ్డు ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు చేపట్టిన గద్వాల మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వినిపి స్తున్నాయి. గద్వాల పట్టణంలో ఓ కాలనీలో దాదాపు 33 ఫీట్ల రోడ్డును ఆక్రమి ంచుకొని ఇంటి మెట్లు నిర్మాణం చేపట్టారు. కాలనీలో వాహనాలు తిరగడానికి జాగ కూడా వద కుండా నిర్మించుకోవడం విశేషం. ఇలా గద్వాల మున్సిపాలిటి పరిధిలో నిబంధనలు అతిక్రమించి భవన నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుంటారా లేక.. గాలికి వదిలేస్తారా వేచి చూడాలి మరి.

అదుపుతప్పి ఆటో బోల్తా ..

- 20మంది వ్యవసాయ కూలీలకు గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం



నవతెలంగాణ - అయిజ

అయిజ టు గద్వాల్ రహదారి పై ఐజ మున్సిపాలిటీ నర్సరీ సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో 30 మంది కూలీలు ప్రయాణిస్తుండగా వారిలో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పై అటు వెళ్లే ప్రజలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అయిజలో ప్రతి గురువారం సంత కావడంతో కాస్త రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ట్రాఫిక్ నిబంధనలు ఏ మాత్రం పాటించరు. అయితే ఈ సమయంలో పట్టణానికి చెందిన కలమ్మపేట వ్యవసాయ కూలీలు ప్రతి నిత్యం లాగానే పని నిమిత్తం వెళ్లే రహదారిలో ప్రమాదవశాత్తు, ఆటోలో 30 మంది ఉండడంతో ఓవర్ లోడ్ కారణంగా ఆటో అదుపుతప్పి బోల్తా పడిందన్నారు.ఓవర్ లోడ్ పై తగు చర్యలు లేనందున అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని నిజానికి పట్టణంలో కొందరు వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ బాలుల ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడుపుతున్నారని అలాంటి వారిపై నిఘా ఉండకపోవడమే ముఖ్య కారణం అన్నారు. కనీసం ఇప్పటినుంచైనా సంబంధిత అధికారులు నిఘా ఉంచాలని తెలిపారు .అనంతరం ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను ఐజలో ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. అందులో ముగ్గురికి తీవ్ర గాయాలు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు...







బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



ధరూర్ : జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండల్ చిన్నపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆంజనేయులు భార్య మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బండ్ల రాజశేఖర్ రెడ్డి అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంబడి ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, సూరి, చిన్నపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశం వాయిదా

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల సర్వసభ్య సమావేశంను గురువారం ఎలక్షన్ కోడ్ ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో పావని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు మండలంలోని వివిధ గ్రామాలలో సమస్యలను వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు గ్రామాల్లో పరిశీలించాలని ఎంపీడీవో పావని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో నీటి సమస్య, శానిటైజర్ , సమస్యలు మండలంలోని గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ఓవర్ ఫుల్ కాకుండా , గేట్ వాళ్లను, గ్రామ పంచయతీ సెక్రెటరీ స్పెషల్ ఆఫీసర్లు పరిశీలించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలని విలేకరుల సమావేశంలో ఎంపీడీవో అన్నారు. తదుపరి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఎంపీడీవో పావని తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



నవ తెలంగాణ - క్రిష్ణా

కల్లు తాగాలని వచ్చి అనుమానాస్పద స్థితిలో శవంగా పడిన మృత దేహం గురువారం గుడెబల్లూర్ గ్రామ శివారులో దొరికిందని కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయచూర్ జిల్లా జీర్కల్ గ్రామానికి చెందిన బళ్లారి దండు మహాదేవ్ (43) వ్యక్తి చాలా రోజుల నుండి భార్యతో గొడవపడి మన రాష్ట్రానికి దగ్గరలో ఉన్న కర్ణాటక రాష్ట్ర మల్లాపూర్ గ్రామంలో నివసిస్తూ, అప్పటి నుంచి మద్యానికి బానిసై రోజు కల్లు తాగడానికి గుడెబల్లూర్ గ్రామానికి వచ్చేవాడనీ, వారం రోజుల తర్వాత గుడెబల్లూరు గ్రామంలో శివయ్య వ్యవసాయ పొలం సమీపంలో గుర్తు తెలియని శవం పడి ఉన్నదని తెలిసిన పోలీసులు ఆ స్థలానికి చేరుకుని విచారించారని, తర్వాత మృతిని బందువులకు సమాచారం అందించారని తెలిపారు. మృతుడి సొంత అన్న తిమ్మప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్ఐ తెలిపారు, అనంతరం అదే స్థలంలో మృతదేహాన్ని పోస్టుమార్టం జరిపించి మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు.